ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16
శనివారం 2 జూన్ 2018


# సీఎస్ఈ విద్యార్థులకు అవకాశాలు మెండు

- ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగాలు
- జేఎన్టీయూకే అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్, సీఎస్ఈ ప్రొఫెసర్ సత్యనారాయణ



జేఎన్టీయూకేలోని సీఎస్ఈ విభాగ భవనం

**జేఎన్టీయూకే, జూన్ 1:** కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో బీటెక్, ఎంటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రముఖ సాఫ్ట్‌వేర్, జాతీయస్థాయి కంపెనీల్లో అపారమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని జేఎన్టీయూకే అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్, సీఎస్ఈ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యమైన ఆ కోర్సుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. వర్సిటీలోని యూసీఈకేలో సీఎస్ఈ విభాగంలో బీటెక్‌లో 60 సీట్లు ఉంటాయి. వాటిని ఏపీ ఎంసెట్ ద్వారా ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో భర్తీ చేస్తారు. ఎంటెక్‌లో మూడు కోర్సులు ఉంటాయి. 1. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, 2. సైబర్ సెక్యూరిటీ, 3. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ.. ఒక్కో పీజీ కోర్సులోను 18 సీట్లు ఉంటాయి. వాటిని గేట్, ఏపీపీజీఈ సెట్ ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో భర్తీ చేస్తారు. అయితే 13 సీట్లను గేట్ ద్వారాను 5 సీట్లను ఏపీ పీజీఈ సెట్‌లోను భర్తీ చేస్తారు. ఎంటెక్ సైబర్ సెక్యూరిటీ కోర్సుకు సంబంధించిన 18 సీట్లను ఏపీ పీజీఈ సెట్ ద్వారాను, కొన్ని సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలోను భర్తీ చేస్తారు.

● సీఎస్ఈ పూర్తి చేసిన బీటెక్, ఎంటెక్ విద్యార్థులకు కాగ్నిజెంట్, విప్రో, రిలయన్స్, టీసీఎస్, సీఎస్సీ, క్యాప్‌జెమిని, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, హెచ్‌పీ కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ఎంపికైన అభ్యర్థులకు ఏడాదికి సుమారు రూ. 4 లక్షలు జీతం లభిస్తుంది. అంతే కాకుండా ఈ విభాగంలో పీజీ చేసిన విద్యార్థులకు అనుభవం పెరిగే కొద్ది అంతర్జాతీయ కంపెనీలలో అధిక వేతనాలతో ఉద్యోగాలకు ఎంపిక అవుతారు.

● పరిశోధనా రంగంలో ఇమేజ్ ప్రొసెసింగ్, నెట్ వర్క్ సెక్యూరిటీ, క్రిప్టోగ్రఫీ వంటి విభాగాల్లో సీఎస్ఈ విద్యార్థులకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

● సీఎస్ఈ విద్యార్థులు సీ, సీ++, జావా లాంగ్వేజ్‌లను డీబీఎంఎస్‌లలో ప్రావీణ్యం పొందాలి. అంతేకాకుండా విద్యార్థులు సాఫ్ట్‌వేర● రంగంలో వస్తున్న నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి.


వర్సిటీ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్, సీఎస్ఈ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ